## పసుపు సాగుపై దృష్టి కేంద్రీకరించాలి



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# కేస్లాపూర్‌లో ప్రారంభమైన నాగోబా జాతర

**శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించిన మెస్త్రం వంశీయులు* జాతర ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు * నాగోబా దేవతకు హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు**

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:**ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీనాగోబా జాతర, పుష్యమాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెస్రం వంశీయులు పవిత్ర గంగాజలంతో నాగోబా దేవతకు అభిషేకం చేసి, కొత్త కుండల్లో వండిన నైవేద్యాలను సమర్పించి శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు నాగోబా దేవతకు హారతి ఇచ్చి జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి గోడం నగేష్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోబా





జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. మెస్త్రం వంశీయులు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించడం వారి అంకితబావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతరను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన గూడల్లోని ప్రతి కుటుంబంపై నాగోబా దేవత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ నాగోబా జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న 'దర్బార్' కార్యక్రమంలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో రెండో అతి పెద్ద జాతరగా పేరుగాంచిన నాగోబా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు దేవా



లయ పరిసరాల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ గిరిజనుల ఆచార వ్యవహారాలకు నాగోబా జాతర ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా, పారిశుధ్యం, వైద్య శిబిరాల ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం దర్బార్‌లో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఈ నెల 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జాతర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. అంతకుముందు మెస్త్రం వంశీయులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువలతో సత్కరించి నాగోబా దేవత చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, వివిధ శాఖల అధికారులు, మెస్త్రం వంశీయుల పీఠాధిపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యం

### మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం కార్మిక,ధార్మిక క్షేత్రాలను విస్మరించిందని అన్నారు. నేతన్నలకు సుమారు కేటీఆర్ 300 కోట్లు బకాయిలు పెడితే ఆ బకాయిలను కేకే మహేందర్ రెడ్డి, నేను, మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో ప్రజా ప్రభుత్వం నేతన్నలకు బకాయిలు చెల్లించింది అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఇచ్చే ఇందిరమ్మ చీరలను సిరిసిల్లలో తయారు చేసి రాష్ట్రమంతా పంపిణీ చేసి సిరిసిల్ల నేతన్నలకు పని కల్పించామన్నారు. నేతన్నల 30 సంవత్సరాల కల యారన్ డిపో కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిందన్నారు. సిరిసిల్లలో నేత పరిశ్రమను మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టాలు ఎక్కించింది అన్నారు. మీ బావ రంగనాయక సాగర్ పూర్తి చేసుకుంటే నువ్వెందుకు ఎగువ మానేరు పూర్తి చేయలేక పోయావో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కేసీఆర్ నా లగ్గం రాజన్న చెంత అయ్యింది ఏటా 100 కోట్లు రాజన్నకు ఇస్తానని రాజన్నకు పంగనామాలు పెట్టారన్నారు. వేములవాడలో మూడవ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు వీడియోల్లో చూపించారన్నారు. మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సిరిసిల్ల పట్టణం వర్ష కాలం వస్తే నీట మునుగుతుందని కెటిఆర్ 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలకు అందరి సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక పూర్తి చేశామన్నారు. ప్రతి వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాముని వనిత, గడ్డం నరసయ్య, సుర దేవరాజు, సంగీతం శ్రీనాథ్, ఎల్లె లక్ష్మీనారాయణ, రెడ్యా నాయక్, దేవయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మహామండపం పనుల పరిశీలన**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహా మండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత,పురోగతిపై అధికారులతో చర్చించారు.నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ను అడిగి తెలుసుకున్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాటు



వివరాలు మెయిన్‌లో...

# కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల



**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్:**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని 18,19,20,22, 24,25,30,34,35 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారులకు 105 ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు. . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు...పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ విజయడంకా మోగించిందని హైదరాబాద్ ఉప ఎన్నికలలో సైతం అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గొప్ప సంఖ్యలో విజయం సాధించి తీరుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,హౌసింగ్ డీఈ పరమాచారి,ఎ.ఈ, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీ

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామములో నకిలీ ఎరువులు అమ్మిన శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ షాపులో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మండల వ్యవసాయ అధికారి అనూష ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి టిపిఎల్ టిఎస్పి కి సంబంధించిన ఎరువుల డిఏఏ టి సి శాస్త్రవేత్తలకు శాంపిల్ పంపించామని ల్యాబ్ రిపోర్టర్ రాగానే శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ యజమానిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి సర్పంచ్‌ల తోడ్పాటు అవసరమే

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మేజర్‌గ్రామపంచాయితీగా పిలుచుకుంటున్న ఎల్లారెడ్డిపేట గ్రామాభివృధికి ప్రజల సహకారంతో పాటుగా మీడియా తనవంతు పాత్రకీలకంగా ఉంటుందని ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలుగందుల నర్సింహులు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడారు.గ్రామంలో పారిశుధ్యం,కోతులబెడద,పందులస్వైరవిహారం,స్ట్రీట్ లైట్లు ,మొదటి బైపాస్ పెద్దడివైడర్,వారపంత,మటన్‌మార్కెట్ యార్డ్ తదీతర అంశాలన్నిటి గురించి తెలుసుకున్నామన్నారు .మీడియాతో సమన్వయం చేసుకుంటు గ్రామఅభివద్ధికి సహకారం కావాలని పాలకవర్గం తెలిపింది.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి,వార్డు సభ్యులు,సిస్టం ఆపరేటర్ రాంచంద్రం,ప్రెస్‌క్లబ్ సభ్యులతో సమావేశమయ్యారు.

## ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించింది

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడలపట్ల ప్రత్యేక దృష్టిసారించి యువత క్రీడల్లో రాణించేలా అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని ఎంఈఓ దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కాగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి ఎంఈఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. మల్లాపూర్ ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, నాయకులు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :**మోడల్ సోలార్ విలేజ్ జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపికకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌ఆర్‌ఈ) ద్వారా అమలు చేస్తున్న “ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లాలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి స్వయం సమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఎంఎన్‌ఆర్‌ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్)ను నియమించారని వివరించారు. ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాల యాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగపడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.122.38 లక్షలు కాగా, ఇందులో రూ.100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా (CFA) ఎంఎన్‌ఆర్‌ఈ నుంచి కోరుతున్నారని, మిగితా రూ.22.38 లక్షలను గ్రామ పంచాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్ష్మి కాంతరావు, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జున రావు, డీపీఓ కార్యాలయ ఏవో నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సకాలంలో అర్జీల పరిష్కరణ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :**ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయి. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

**పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్**

సెర్ప్ లోసిసిగా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళ కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్ఎం భూ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

**మైనారిటీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ**

మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ.భారతి, బాలికల, బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.


## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలభిషేకం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లి శ్రీ శ్రీ సమ్మక్కసారక్క మినీ మేడారం జాతర ఉత్సవాలకు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 4 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసినందున దుద్దిల్ల శ్రీధర్ బాబుకి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. జాతర ఉత్సవాలకు నిధుల మంజూరు కి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య,గ్రామ యువజన అధ్యక్షులు వార్డుమెంబెర్స్ దొమ్మటి రాజేందర్,అల్లం శేఖర్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం దేవస్థానల అభివృద్ధికి నిధులు విడుదల చెయ్యడంగొప్ప వరం లాంటిదని నాయకులు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన చీకటి పోచాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. శ్రీలత, గత పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం చేశారని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ భారాస పార్టీ అధ్యక్షులు రమేష్ గ్రామంలో మంజూరు చేసిన 33 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలు అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించ గా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణం చింతలవాడ కు చెందిన ఎం.డి.వాజిద్ అలీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలోని ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తు https//: telanganams.cgg.gov.in వెబ్ సైట్ నందు నమోదు చేయాలని , ఏప్రిల్ 9 నుంచి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు.ప్రతి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆయా ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఓసి విద్యార్థులు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ దివ్యాంగులు ఈ డబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలని , ఇతర వివరములకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్రెడ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బిజెపి నాయకులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన వారందరిని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కూడా తెలంగాణ గడ్డమీద బీజేపీ జెండా ఎగరవేస్తామని వారు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాల క్రాంతి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు గారు జిల్లా కార్యదర్శి మల్లారపు సంతోష్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మెరుగు అంజ గౌడ్ గారు ప్రధాన ప్రధాన కార్యదర్శిలు గోపి, మోరాయిపెల్లి సర్పంచ్ శ్రీనివాస్ బాద నరేష్ చీకోడ్ గ్రామ ఐదవ వార్డ్ మెంబర్ కృష్ణ గౌడ్ పోతుగల్ ఉపసర్పంచ్ కర్రెడ్ల సునంద రాజు ఎల్లం శ్రీశైలం మల్లేశం స్వామి విజయ్ పద్మ మహేష్ వరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించారు మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్,ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 58 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 23 మంది ఉద్యోగులు హాజరై, 20 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ జి.యం/ఎస్ఓటు జియం యం.రామ్మోహన్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్:**కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో బూస కొమురయ్యకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, వార్డు సభ్యులు బూస ప్రశాంత్ తో కలిసి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి భరోసా అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిరిపురం నాగ్ ప్రసాద్, నాయకులు బూస అంజి, అభిలాష్, సందమల్లయ్య తదితరులున్నారు.

# గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు


**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు.

గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు

**ప్రజాపక్షం/కరీంనగర్:**మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారద మురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజని రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదా మురళి, పెద్దపెల్లి రజిని రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత విద్యార్థి కుటుంబానికి చెక్ అందజేత



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో ఇంటర్ చదువుతున్న నదీమోద్దీన్ అనే విద్యార్థి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో 2025 అక్టోబర్ 22న బాధిత పేద కుటుంబానికి 2లక్షలు మంజూరు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, టెమ్రీస్ సెక్రటరీ షేఫియుల్లాను హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి మేరకు స్పందించిన సెక్రటరీ షఫియుల్లా 2లక్షలను మంజూరు చేశారు. బాధిత విద్యార్థి కుటుంబానికి సోమవారం మొగ్దుమ్ పూర్ లోని టీని బాలుర 3 కళాశాలలో రెండు లక్షల చెక్ ను గులాం అహ్మద్ హుస్సేన్ అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబంలో విద్యార్థి ప్రమాదవశాత్తు మరణించడంతో బాధిత కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ఈ పేద కుటుంబానికి తన విజ్ఞప్తి మేరకు బాసటగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులకు, సెక్రటరీ షఫియుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీరుకుల్లా సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా పొన్నం చంద్రయ్య గౌడ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం లోని నీరుకుల్ల గ్రామంలో మానేరు పరివాహక ప్రాంతం శ్రీ రంగనాయక స్వామి దేవాలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా నీరుకుల్లా గ్రామానికి చెందిన పొన్నం చంద్రయ్య గౌడ్ నియమితులయ్యారు. సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పొన్నం చంద్రయ్య గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. జాతర కమిటీ సభ్యులుగా నేరెళ్ల రాజయ్య , అడ్డగుంట శ్రీనివాస్ , కోమల ప్రశాంత్ , సిరిసిల్ల కళావతి లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ గా నియామకమైన పొన్నం చంద్రయ్య గౌడ్, సభ్యులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈనెల 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు వైభవంగా జరుగుతాయి.జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు తెలిపారు.

## దివ్యాంగుల ఆటో ప్రయాణానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** దివ్యాంగుల ఆటో ప్రయాణానికి ఆర్థిక సహాయాన్ని అందించి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలోని వికలాంగులను వారి ఇంటి వద్ద నుండి దివ్యాంగుల పునరావాస కేంద్రానికి తీసుకువచ్చి,సాయంత్రం ఐదు గంటలకు ఆటోలో దివ్యాంగులను ఇంటి వద్ద వదిలి వెళ్ళటానికి ఆటో ప్రయాణ ఖర్చులను పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్, సామాజికవేత్త అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు ముందుకు వచ్చి ఖర్చులు భరించారు.ఈ సందర్భంగా ఆటో ఖర్చులను వారికి అందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ సురంజన్

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్ద పీట వేస్తున్నామని, హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వొడితెల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, ఇంచార్జీగా ప్రణవ్ ప్రజల్లో మమేకం అవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## నిఘా నేత్రాలు....



**ప్రజాపక్షం/శంకరపట్నం:**నిఘా నేత్రాలు నియంత్రణలో కీలకపాత్ర వహిస్తాయని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమావారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏసిపి మాధవి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడం,నేరాల నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముక పాత్ర వహిస్తాయి అన్నారు.సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా,అనుమానాస్పద కదలికలను గుర్తించడంలో,నేరస్తులను గుర్తించి పట్టుకునే విషయంలో పోలీసు శాఖకు ఎంతో సహకారం లభిస్తుందని పేర్కొన్నారు.సీసీ కెమెరాల వల్ల ప్రజల్లో భద్రత భావం పెరిగి గ్రామాల్లో శాంతి భద్రతలు మెరుగుపడతాయని అన్నారు.ప్రతి గ్రామాల్లో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా తమ ప్రాంత భద్రతకు తామే భాగస్వాములుగా మారాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సీఐపులి వెంకట్,స్థానిక ఎస్ఐ శేకర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

## మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి:**తెలంగాణ ప్రజలందరికీ కెసిఆర్ గారు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని రామగుండం లో బిఆర్ఎస్ పార్టీ మేయర్ గా గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు అన్నారు.సోమవారం 13 వ డివిజన్ లో సామాజిక కార్యకర్త కటుకు స్వాతి ప్రవీణ్ తో పాటు రెండు వందల మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు అభయాస్తం కార్డు ఇచ్చి నెల రోజుల్లో హామిలను అమలు చేస్తామని మాట ఇచ్చి తప్పరన్నారు. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగా రం విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని అబద్దపు హామీలను చెప్పిన మాస చేశారన్నారు. మాసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అభయ హస్తం బాకీ కార్డులను చూపించి హామీలు ఎందుకు నెరవేర్చలేదని నిలదీయాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో కమీషన్లు కూల్చివేత మాత్రమే జరుగుతున్నాయని అభివృద్ధి సాకుతో చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చి వారిని రోడ్డున పడేసారన్నారు. తాము ఐదేళ్లు రామగుండం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సాధించామని చెప్పారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల రామగుండం తీసుకువచ్చి 510 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చామన్నారు రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 13 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా కటుకు స్వాతి ప్రవీన్ లను ఆయన ప్రకటించారు.నాయకులు మిర్యాల రాజి రెడ్డి, మూల విజయ రెడ్డి ,గోపు అయిలయ్య యాదవ్ ,పర్లపల్లి రవి, నారాయణ,దాసు, మారుతి, మాజీ కార్పోరేటర్ రాకంలత దామాదర్ ,కుడుదుల శ్రీనివాస్ ,నూనే కోంరయ్య ,బోడ్డు రవీందర్ ,చిప్ప రాజేష్ ,చెలకలపల్లి శ్రీనివాస్, రాకం దామాదర్ ,కలవేన మల్లేష్ ,శంకర్, దండే మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సదర్ మాట్ ప్రాజెక్టుకు మూలరాంపూర్, పొన్కల్ పేరు పెట్టాలి

## బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు బద్దం గంగాధర్ రెడ్డి

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం:** నిర్మల్, జగిత్యాల రెండు జిల్లాల సరిహద్దున మూలరాంపూర్ శివారులోని గోదావరి నదిపై నిర్మించిన సదర్ మాట్ డ్యామ్ కు మూలారంపూర్, పొన్కల్ రెండు గ్రామాల పేరు కలిపిపెట్టాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ బద్దం గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గుడేటి కాపు సంఘ భవనంలో బిజెపి పార్టీ మండల నాయకులతో కలిసి సోమవారం బద్దం గంగాధర్ పత్రిక విలేకరుల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదర్ మాట్ డ్యాములో ములరాంపూర్ గ్రామానికి చెందిన రైతుల భూములు 50% వరకు కోల్పోయారని, డ్యాములో భూములు కోల్పోయిన రైతులకు రాయల్టీ ఇన్కమ్ అందించడంతోపాటు ఈ ప్రాంత రైతులకు ప్రాజెక్టు ద్వారా ఎనిమిది వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో డ్యామ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, ప్రాజెక్టులోని 52వ గేటు ద్వారా గంగనాల ప్రాజెక్టుకు నీరు వెళ్లాల్సి ఉండగా గేటు ముందట పెద్ద పెద్ద బండారాలు వేయడంతో ప్రాజెక్టుల్లోనికి నీళ్లు వెళ్ళక పోవడంతో గంగనాల ప్రాజెక్టు పరిధిలోని ఇబ్రహీంపట్నంలోని కొన్ని గ్రామాలు మల్లాపూర్ గ్రామంలోని కొన్ని గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదర్ మాట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని తెలిసి ప్రాజెక్టు వద్దకు మూలరాంపూర్, వేముల కుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మల్లాపూర్ మండలం లోని రైతులు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యను విన్నవించుకుందామని వెళ్లగా ప్రాజెక్టు వద్ద కందకాన్ని తవ్వి రైతులను, మీడియాను అటు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం గంగాల ప్రాజెక్టుకు నీటిని అందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా ప్రాజెక్టు డిజైన్ లోపంతో బ్యాక్ వాటర్ తో ఎర్దండి గోదావరి నది ఒడ్డున రైతుల భూములు నీట మునిగి తీవ్రంగా పంటలు నష్టపోయారని నష్టపోయిన రైతులకు ఎకరా లక్ష రూపాయలు ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున బద్దం గంగాధర్ డిమాండ్ చేశారు. లేనియెడల ఈ సమస్యను ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకువెళ్లి సదర్ మార్ట్ ప్రాజెక్టు వద్ద రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని గంగాధర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, దళిత మోర్చా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల బిజెపి పార్టీ కార్యదర్శి గుండేటి సతీష్, పసునూరి మారుతి, బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ పుస్తె మహేందర్, మాజీ ఉప సర్పంచ్ గూడ రామ్ రెడ్డి, కుంభాల లింగారెడ్డి, ఐ జి రెడ్డి, గడ్డం మహేష్, అక్క పెల్లి జలంధర్, మాలెపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, గణేష్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీక్లిబజార్ రోడ్డు వెలవెల

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**వారానికి కావల్సిన సరుకులు, కూరగాయలు కావలంటే మొదటగా గుర్తుకొచ్చేది వీక్లి బజార్ రోడ్డు అలాంటి రోడ్డు నేడు వెలవెలబోతుంది. మార్కెట్‌ను గత కొన్ని రోజుల క్రితం పలువురు సాపు యజమానులు తమ దుకాణాలకు అడ్డంగా పెడుతున్నారని దీంతో తమ వ్యాపారాలకు ఇబ్బందిగా కలుగుతుందని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మార్కెట్‌ను తరలించాలని కోరుతూ పలుమార్లు మున్సిపల్ కమీషనర్‌ను కలువటం జిల్లా అధికారులను కలువటంతో వారి సూచనల మేరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఖాళీ స్థలానికి ఇట్టి వారాంతపు సంతపు తరలించారు. దీంతో వీకిల మార్కెట్ బజార్ రోడ్డు కొనుగోలుదారులు లేక దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలువురు షాపు యజమానులు సోమవారం వారాంతపు సంతను మళ్లి వీక్లి బజార్ రోడ్డుకు తరలించాలని కోరుతున్నారు. కనీసం సంతనాడు గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నామని దుకాణాదారులు వాపోతున్నారు. ఎలాగైనా వారంపు సంతను త్వరగా తిరిగి ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు. కొంత మంది స్వలాభం కోసం మార్కెట్‌ను తరలించటం అన్యాయమని మండిపడ్డారు. ప్రధాన రోడ్డుపై మార్కెట్ ఉండటంతో ప్రతి సోమవారం వాహనదారులు మార్కెట్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంకాల సమయంలో వాహనదారులతో ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డుపై వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. దీన్ని అదునుగా చేసుకుని దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. మార్కెట్‌లో పోలీసుల గస్తీ లేకపోవటంతో దొంగలు రెచ్చిపోతున్నారు. మార్కెట్‌కు వచ్చిన వారి నుండి సెల్‌ఫోన్లు డబ్బులు కొట్టేయడంతో మార్కెట్‌కు రావలంటేనే మహిళలు భయపడుతున్నారు.

# ఇందిరా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్

**ప్రజాపక్షం/హుజురాబాద్ :**హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823రూ.ల విలువైన 553 చెక్కులు మహిళా సంఘాల బిపిఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజు




రాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి, మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖానా'పుర'పాలిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలు సై...

**ప్రజాపక్షం/ఖానాపూర్:**పురపాలిక ఎన్నికల రిజర్వేషన్ల విడుదలతో ఖానాపూర్ మున్సిపల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి.మున్సిపాలిటీగా ఆవిర్భవించిన తర్వాత జరుగుతున్న రెండో ఎన్నిక కావడంతో పోటీ మరింత ఉత్కంఠగా మారింది.పట్టణంలో ఉన్న 12 వార్డు కౌన్సిలర్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో అన్ని పార్టీల ఆశావహులు టిక్కెట్ల కోసం పావులు కదుపుతున్నారు.మొదటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పట్టు సాధించి మునిసిపల్ చైర్మన్ పదవీని చేపట్టింది,తధాను గుణంగా మారిన పరిస్థితితులా దుర్యా మున్సిపాలిటీలో అవిశ్వాసం తీర్మానం చేసి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకుంది.ఈసారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది.మరోవైపు బిజెపి పార్టీ కూడా బలంగా పట్టు సాధించేందుకు వ్యూహాలు రచిస్తోంది.ఇంకో వైపు బిఆర్ఎస్ పుర పాలిక పై జెండా ఎగరవెయ్యాలని చూస్తుంది.ఇది ఇలా ఉంటే పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన పనిచేయాలని అధినాయకత్వం చెబుతున్న తమతో పాటు రెబల్స్ నిల్చుంటే తమ పరిస్థితి ఏంటి అంటూ ఆశావాహులో అయోమయ పరిస్థితి నెలకొంది.

**ఎమ్మెల్యేకు ప్రతిష్టాత్మకంగా ఖానా'పురపాలికా'**

నియోజకవర్గంలోని ఏకైక పురపాలిక కావడంతో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కి ఈఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఎమ్మెల్యేగా గెలిచాక నియోజక



వర్గ కేంద్రంలో జరుగుతున్న మొదటి ఎన్నిక కావడం,పట్టణంలో నిలిచినా రోడ్డు వెడెల్పు పనులను పునఃప్రారంభించారు.అలాగే పట్టణన అభివృద్ధి మార్నింగ్ వాక్ వంటి కార్యక్రమంతో ప్రజల సమస్యలను తెలుసుకోవడం.ఖానాపూర్ మండల చిరకాల వంచా అయినటువంటి సదర్‌మట్ బ్యారేజ్ ప్రారంభోత్సవంతో రైతుల కల నెలవేరిందని,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే పట్టణ ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

**పట్టణంలో పట్టు కోసం బిజెపి ప్రయత్నాలు..**

గత ఎన్నికల్లో ఒక వార్డులో బిజెపి గెలిచింది.కానీ ఓటు శాతంలో 2వ ప్లేస్ ఉండటం ఎమ్మెల్యే ఎన్నికల్లో ఖానాపూర్ మండలంలో బిజెపికి ఎక్కువ పోలైనవి వాటి ఆధారంగా మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి పట్టు సాధిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గనికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షుడిగా సారద్యం వహించడంతో పట్టణంలో కాషాయ జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో వార్డుల వారీగా పర్యటిస్తున్నారు అని బిజెపి నాయకులు తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీ పట్టణాన్ని బిగిసి పటేనా..**

గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని చేజిక్కించుకొని,తర్వాత కొద్ది కాలానికి అవిశ్వాసంతో పదవిని చేజార్చుకుంది.పట్టణ ప్రాంతంలో తమకు ఉనికి ఉందని,గతంలో తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు వంటి పనులను ప్రారంభించి పట్టణాన్ని సుందరీకరణ చేసిందని పట్టణ పార్కును ప్రారంభించిందని,అదేవిధంగా తమ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ వలన తాము గెలుస్తాదమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు.ఏది ఏమైనా మూడు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన వారే కావడంతో పురపాలికపై పట్టు సాధించాలని విశ్వాసంతో ఉన్నారని,ఆయా పార్టీల నాయకులు అనుకుంటున్నారు.

# నడికుడలోమల్లన్న స్వామి జాతర

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని నడి కూడా గ్రామంలో సోమవారం నుండి మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సోమవారం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకి సేవలో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సాయంత్రం వేళ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగ జరిపించారు. అలాగే మంగళవారం బోనాలు, బుధవారం రథోత్సవం, గురువారం నైవేద్యాలు, శుక్రవారం నాగవెల్లితో, కార్యక్రమాలు ముగుస్తాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ తూర్పు సమత రాజన్న కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూర్పు సమత రాజన్న, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి యూత్ సభ్యులు, అప్పం సంతోష్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ముద్దం సాయి, తిరుపతి రెడ్డి ప్రశాంత్ రెడ్డి అనిల్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, గ్రామంలోని యువజన సంఘాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అడ్డుగా పెరిగిన చెట్లకొమ్మల తొలగింపజేసిన ఎస్ఐ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తన పోలీసు సిబ్బందితో కలిసి వెళ్ళి ఎల్లారెడ్డి నుండి పిట్లం వైపు వెళ్ళే ప్రధాన రహదారి వడ్డేపల్లి గ్రామ శివారులో సైలానిబాబా దర్గా సమీపంలో మూల మలుపు వద్ద పెరిగిపోయిన చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. అరైజ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల పొదలను జెసిబి సహాయంతో తొలగించడం జరుగుతుందని, పెరిగిపోయిన చెట్ల కొమ్మల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

ప్రజా సంక్షేమానికి పథకాల అమలు
ప్రభుత్వ విప్, వేములవాడ
ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 1295 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.4 కోట్ల 64 లక్షల 68 వేల 771 రూపాయల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ఆర్ ఫంక్షన్ హాల్, సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 903 ఎస్ హెచ్ జీలకు రూ. 3 కోట్ల 18 లక్షల 49 వేల 135, వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 ఎస్ హెచ్ జీలకు రూ. కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయలు చెక్కులు అందించామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో (2023 2024 డిసెంబర్ నుంచి మార్చి) సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్ హెచ్ జీలు 964లకు రూ.57 లక్షలు, రెండో విడతలో (2024–2025) 1236 ఎస్ హెచ్ జీలకు రూ.4కోట్ల 6 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నా యన్నారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ.1.30 కోట్లు, బీసీ భవన్ రూ. 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ. 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

**మహిళల ఆర్థిక ప్రగతితో**

మహిళల ఆర్థిక ప్రగతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, స్కూల్ పిల్లల యూనిఫాం లు కుట్టించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. సిరిసిల్లలో త్వరలో యూడీఐడీ బ్లాక్ అందుబాటులోకి రానున్నదని, ఎంఏయూడీ నిధులతో సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజు, స్వరూపారెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్

**ప్రజాపక్షం/హాజీపూర్ :** రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనదారులు నిర్దేశిత వేగ పరిమితిని పాటించాలని హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. అరైవ్ అండ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గుడిపేట ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్లాక్ స్పాట్ వద్ద రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రహదారి భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే లైసెన్స్ సస్పెండ్ చేయడమే కాకుండా, పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## నూతన డ్వాక్రా సంఘ భవనం ప్రారంభించిన నాయకులు అధికారులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలోని ఎన్ ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధులతో డ్వాక్రా సంఘ భవనానికి గ్రామ సర్పంచ్ వెంకటేష్, ఏ.పి.డి నాగవర్ధన్, పి.ఆర్. ఏ.ఈ సాయి వర్ధన్, అశోక్, డ్వాక్రా మహిళలతో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, అధికారులు మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ 10 లక్షల నిధులతో డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహించేందుకు నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసీ అనిల్ టీఏ హారిక పంచాయతీ సెక్రటరీ నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి గంగయ్య,బిజెపి నాయకులు భూమన్న సునీల్,బిఆర్ఎస్ నాయకులు సందీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, కమీషనర్ దిలీప్ కుమార్, పీడీ పవన్‌కుమార్, ఏసీపీ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో 'ప్రజాపక్షం' ముందడుగు

మాజీ జడ్పీటిసి పబ్బుమహేశ్‌గుప్తా

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాపక్షం జాతీయ దినపత్రిక ముందుంటుందని మాజీ జడ్పీటీసీ పబ్బుమహేశ్ గుప్తా అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో శివ్వంపేట ప్రజాపక్షం రిపోర్టర్ బుర్ర మహేశ్‌గౌడ్‌తో కలిసి ప్రజాపక్షం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నిత్యం పీడిత ప్రజల పక్షాన ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజాపక్షం దినపత్రిక తనవంతు కృషిగా సమాజంలో ప్రజల పక్షాన క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూనే నిజాలను నిర్భయంగా రాస్తూ పేదల కష్టాలను కళ్లు కట్టినట్టు వార్తలు రాస్తూ అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ప్రజాపక్షంకు ప్రత్యే స్థానం ఉందని ఆయన అన్నారు. ప్రజా అవసరాలపై మరిన్ని కథనాలు రాస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సలహాదారుడు ముద్రాతి బాలేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

ముధోల్ గ్రామ సర్పంచ్
షబానా బేగం ఇజాజోద్దీన్

**ప్రజాపక్షం/ముధోల్ :** మొబైల్ వాడకానికి బానిసవుతున్న నేటి కాలంలో క్రీడలు ఆడడం ఎంతో గర్వించదగ్గ విషయమని ముధోల్ గ్రామ సర్పంచ్ షబానా బేగం ఇజాజోద్దీన్ అన్నారు.సోమవారం ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ముధోల్, మండలంలోని విట్టోలి క్లస్టర్‌కు సంబంధించిన సీఎం కప్ టోర్నీ పోటీలు జరిగాయి.మొదటగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సైతం క్రీడా పోటీలను నిర్వహించడం విద్యార్థులకు ఒక సువర్ణావకాశం వంటిదని కొనియాడారు.క్రీడలు ఆడటంతో ఎంతో మానసికోల్లాసం లభిస్తోందని స్పష్టం చేశారు.చదువుతో పాటు క్రీడల పట్ల సైతం విద్యార్థులు ఆసక్తి చూపాలని కోరారు.సీఎం కప్ టోర్నీ పోటీలు తమ గ్రామ క్రీడా మైదానంలో నిర్వహించడం పట్ల తాము ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు.కార్యక్రమానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ఎంపీడీవో లవకుమార్,మండల విద్యాధికారి రమణ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ముధోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఖాన్,విట్టోలి గ్రామ సెక్రెటరీ అనూష,ముధోల్ వార్డు సభ్యులు,పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్పూరులో నూతన వివో బిల్డింగ్ మంజూరు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మాజీ శాసనసభ్యులు నివాసంలో పుస్పూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి నరసయ్య,మహిళా సంఘ మహిళాలు మాజీ శాసనసభ్యుడు జి.విట్టల్ రెడ్డి నూతన వివో బిల్డింగ్ కోసం 10 లక్షలు,అంగన్వాడీ బిల్డింగ్ కోసం 12 లక్షలు,స్కూల్ ప్రహరి గోడ నిర్మాణంకు 10 లక్షలు మొత్తం 32 లక్షల రూపాయల నిధులు "ప్రోసీడింగ్ కాపీ ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ శాసనసభ్యులు జి.విట్టల్ రెడ్డి గ్రామ సర్పంచ్,మహిళాలు,గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల ముత్త గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన మాజీ కౌన్సిలర్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలో (13వ వార్డ్) శాస్త్రీనగర్ కాలనీ తాజా మాజీ కౌన్సిలర్ తులసి నర్స గౌడ్ తో పాటు కాలనీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మహేశ్వర్ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి,బిజెవైయం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయమ విద్య ఉపాధ్యాయుని పాత్ర కీలకం

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** పాఠశాలలో వ్యాయమ విద్య ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని దిలావార్‌పూర్ మండల విద్యాధికారి సదానందం అన్నారు.మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం వ్యాయమ ఉపాధ్యాయుల కాలసూచిని జిల్లా అధ్యక్షుడు గుగులోత్ అంబాజీ అధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రస్తుత రోజుల్లో పిల్లలు వ్యాయమ విద్యకు దూరమవుతూ సెల్‌ఫోన్లకు బానిసలవుతూ ఫిజికల్ ఎడ్యుకేషన్ లేక పోవడంతో అనేక వ్యాధుల బారిన పడుతున్నరని చెప్పారు.విద్యార్థులకు ప్రతిరోజు వ్యాయమ విద్య నేర్పిస్తూ ఆరోగ్యవంతులుగా తీర్చదిద్దడంలో వ్యాయమ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఎవరికి కేటాయించినా కలిసి పనిచేయాలి



## ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ప్ర.జాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఎవరికీ కేటాయించిన అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.స్థానిక ఎమెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న ఆశవాహులతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా ప్రతి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు.టికెట్ దక్కని వారికి పార్టీ ఇతర అవకాశాలు కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ వైస్ చైర్మన్ మజీద్,మండల అధ్యక్షుడు దయానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్‌లో బిజెపికి బిగ్ షాక్

## మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో బిజెపికి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ వార్డ్ నెంబర్ 2కు చెందిన బిజెపి ముఖ్య నేతలు బాబూరావు, జీవన్, రాజశేఖర్, వామాన్ సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. యువ నాయకుడు లలిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోనేరు కోనప్ప మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి బిఆర్ఎస్ విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం యువ నాయకుడు లలిత్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ ప్రాంతంలో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలి

## కాంగ్రెస్ నాయకులు పుర కుమారస్వామి యాదవ్

**ప్రజాపక్షం/కాసిపేట :** బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన రత్నం లక్ష్మి మార్కెట్ కమిటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తారని యాదవ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పుర కుమారస్వామి యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేటలో నూతన చైర్మన్ రత్నం లక్ష్మి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నం ప్రదీప్‌లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ చైర్మన్ లక్ష్మి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తారని తాము విశ్వసిస్తున్నామని తెలిపారు. రైతులకు మార్కెట్ కమిటీ ద్వారా అందే ప్రయోజనాలను సమర్థవంతంగా చేరవేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం రాజకుమార్ యాదవ్, సూరయ్య యాదవ్, నలిగేటి నరేష్, మంద తిరుపతి, చంద్రశేఖర్, దేవేందర్, మహేష్ పాల్గొన్నారు.

# టిబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని చిక్లీ గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రామంలోని అనుమానితులకు ఎక్స్‌రేలు, తెమడ పరీక్షలు చేశామన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి డయాబెటిస్ పేషెంట్లకు క్షయ నిర్ధారణ పరీక్షలు ఎక్స్‌రే పరీక్షలు నమూనాను సేకరించామని సర్పంచ్ సురేష్ తెలిపారు. గ్రామప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి క్యాంపులు మరెన్నో జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేష్, డాక్టర్ రవిశంకర్, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, సూపర్‌వైజర్ ప్రమీల, సోమ శేఖర్, ఎంఎల్‌హెచ్‌పి రేణుకా, రాణి, సువర్ణ, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్

## ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్

**ప్రజాపక్షం/ఎడపల్లి :** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఎడపల్లి సర్పంచి కందగట్ల రాంచందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సీఎం కప్పు క్రీడా పోటీలు ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎడపల్లి సర్పంచి కందగట్ల రాంచందర్, తహసీల్దార్ దత్తాత్రి, ఎంపీడీఓ, ఎస్సై రమలు క్రీడాజ్యోతి ప్రజ్వాలన తో ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రీడా ర్యాలీ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ మీదుగా పలు వాడలలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తాయని, ఈ పోటీల్లో ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం రవి కుమార్, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు గౌడ్, ఉప సర్పంచి గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వస్త్రాలు, పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/తిర్యాణి :** నిరుపేద విద్యార్థులకు విద్యా ప్రకాశమే లక్ష్యంగా మల్కలమంద సర్పంచ్ కుడ్మెత హన్మంత్ రావు ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలోని మారుమూల ప్రాంతమైన మల్కలమంద గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సోమవారం సర్పంచ్ తన సొంత ఖర్చులతో వీటిని అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆటపాటలు పిల్లల మానసిక వికాసానికి ఎంతో అవసరమని భావించి ప్రత్యేకంగా క్రీడా పరికరాలను అందజేసినట్లు వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులకు కేవలం నోట్ బుక్స్ మాత్రమే కాకుండా వారిలో చదువుపై ఆసక్తిని పెంచేలా కథల పుస్తకాలు బొమ్మల పుస్తకాలు అందజేస్తామని చెప్పారు. క్రికెట్ కిట్లు, ఫుట్ బాల్స్, క్యారమ్ బోర్డులు వంటి పరికరాలు క్రీడల పట్ల విద్యార్థులలో సమష్టి కృషిని పెంచుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు చూడటం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్, గ్రామస్తులు కొమ్రూరు, గోవింద్, అంగన్వాడి టీచర్ గీతాంజలి, రఘువంశీ, దిందర్ష, వినోద్, కిరణ్ పాల్గొన్నారు.

# కొడుకును హత్య చేసి తండ్రి ఆత్మహత్య

**ప్రజాపక్షం/జన్నారం :** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ తండ్రి తన కుమారుడిని హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భూమన్న (40) తన కుమారుడు కార్తీక్ (9) గొంతు కోసి చంపి ఆపై తానూ గొంతు కోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడు భూమన్నకు భార్య స్వరూప, కుమార్తెలు లాస్య, వర్షిత, కుమారుడు కార్తీక్ తల్లి ఉన్నారు. కుమారుడు కార్తీక్ పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతుండటంతో అతని చికిత్స కోసం భారీగా ఖర్చు కావడంతో పాటు ఉపాధి లేక ఆర్థిక భారం పెరిగి భూమన్న తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో భూమన్న ఈ దారుణానికి ఒడిగట్టాడు. విషయాన్ని గమనించిన పెద్ద కుమార్తె వర్షిత వెంటనే తల్లికి సమాచారం అందించింది. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి తండ్రి కొడుకులు ఇద్దరూ రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నారు.

మృతుడి భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తన భర్త అనారోగ్యం కుటుంబ పరిస్థితుల వల్ల మనోవేదనకు గురై ఈ దారుణానికి పాల్పడ్డాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుని సమగ్ర విచారణ జరుపుతున్నట్లు జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియా మొదటి జోన్‌కు చెందిన సబ్బని విజయలక్ష్మి (53) సోమవారం తెల్లవారుజామున తన నివాసంలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మానసిక వేదనకు గురై ఈ దారుణానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. విజయలక్ష్మి గత పది ఏళ్లుగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఆమె భర్త సబ్బని శేఖర్ మాజీ సింగరేణి ఉద్యోగి, వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడు నెలల క్రితం విజయలక్ష్మి కి హైదరాబాద్‌లో పక్షవాతానికి సంబంధించిన బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం తలెత్తిన ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. అనారోగ్యం రీత్యా ఆమె తన ఉపాధ్యాయ వృత్తికి కూడా స్వస్తి పలికారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో బాత్‌రూమ్‌లోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలి భర్త సబ్బని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

# మార్కండేయ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నస్పూర్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ దుర్గ మాత దేవాలయంలో ఈ నెల 21న మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. మాఘ శుద్ధ తదియ బుధవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమవుతాయని, అనంతరం రుద్ర హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని వెల్లడించారు. ఈ వేడుకలకు పద్మశాలి కులబాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, పద్మశాలి సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొననున్నారు.



# పశువుల యజమానులకు నష్టపరిహారం పంపిణీ

## అటవీ శాఖ అధికారి మోహన్

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ రేంజ్ పరిధిలోని మాకిడి సెక్షన్‌లో పులి దాడిలో పశువులను కోల్పోయిన బాధిత రైతులకు అటవీ శాఖ సోమవారం రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎం. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు చీలపల్లి గ్రామానికి చెందిన బాధితులకు ఈ ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. మాకిడి సెక్షన్ పరిధిలో పులి దాడి కారణంగా చీలపల్లికి చెందిన బెందారె రామయ్య, జెల్ల స్వామిలకు చెందిన రెండు పశువులు మృతి చెందాయి. దీనిపై స్పందించిన అటవీ అధికారులు బాధిత యజమానులకు అడ్వాన్స్ రూపంలో చెరో 5,000 రూపాయల చొప్పున నగదును అందజేశారు. ఈ సందర్భంగా అటవీ అధికారి మోహన్ మాట్లాడుతూ వన్యప్రాణుల దాడిలో పశువులు మృతి చెందినా లేదా గాయపడినా వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని కోరారు. పశువుల కాపరులు, ప్రజలు అనుమతి లేకుండా దట్టమైన అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు. వన్యప్రాణులను వేటాడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.